శారద తన కోడలైతే బాగుండుననిపించింది కృష్ణారావుగారికి. అయితే, పిచ్చివచ్చి కుదిరిన మూర్తిని ఆమె చేసుకుంటుందా? ఇదే ఆ అమాయకుని అనుమానం.

"శారదా......"

"ఊఁ......"

ఎంతో మాట్లాడదామనుకున్నాడు. ఆమెతో ఎన్నో విషయాలు చెబుదామనుకున్నాడు... ఆ సముద్రతీరంలో ఎంతోమంది జనం కూర్చుని వున్నా ఒకరి గొడవ మరొకరికి అక్కర్లేదు. ఎవరి గొడవ వాళ్ళది.....అది ఏకాంతం అనే చెప్పుకో వచ్చు. శారదని పలుకరించిన మూర్తి మళ్ళీ మాట్లాడలేదు.

"ఏం......మాట్లాడరేమిటి మూర్తీ.....?"

"అబ్బే ఏంలేదు......" నీరు గారిపోయాడు మూర్తి.

ఎక్కడో మైకులోంచి

"సాయంకాలం—సముద్ర మొడ్డున సరదాగా

అందమైన కామెడీ

ఆనంద కృష్ణ



చిరుచల్లగాలిలో....

షికారుగా మీరెదురుతుంటే....

కారు నడుపుతూ జింజిల్లాడే కన్నెపిల్ల

తన కన్నుగీటితే మీరేం చేస్తారూ—మీరేం చేస్తారు" గట్టిగా వినిపిస్తోంది పాట.

ఫక్కున నవ్వింది శారద.

మూర్తికి అర్థం అయ్యింది ఆమె ఎందుకు నవ్విందో.

"ఏంలేదు—శారదా—మా నాన్నగారు ఉత్తరం వ్రాశారు. ఈ ఊళ్ళోనే ఏదో సంబంధం వుందిట. నన్ను వెళ్ళి అమ్మాయిని చూసి రమ్మని."

"పోనీ—వెళ్ళి చూసిరండి.....నచ్చితే ఆ అమ్మాయినే చేసుకుందురుగాని" ముప్ఫై రెండు పళ్ళూ కన్పించేలా కిలకిలా నవ్వింది శారద.

"అబద్ధం అనుకునేవ్.....నిజంగానే. ఇదుగో మా నాన్నగారు వ్రాసిన ఉత్తరం....." అంటూ ఉత్తరాన్ని శారదకి ఇచ్చాడు మూర్తి.

"అయితే మీ నాన్నగారికి మన విషయం తెలిదా..

"ఇప్పుడు చెబితే మొదటికే మోసం.....మా నాన్నగారికీ, మీ అన్నయ్యకూ మధ్య ఓ అగాధం వుంది. మా నాన్నగారికి కావలసింది కనీసం ఓ పది వేలు. అది ఇస్తే చాలు, అసలు అడ్డుపెట్టరు మన వివాహానికి. మీ అన్నయ్య న్యాయంగా తనకు

వచ్చిన జీతంతో కాలం గడిపే డాక్టరు ఆ పది వేలు ఇచ్చే పరిస్థితిలో లేకపోవచ్చు. మా నాన్నగారు మన పెళ్ళికి ఒప్పుకోకపోవచ్చు. ఒప్పుకోక పోవచ్చే మిటి? ఒప్పుకోరు కూడానూ....."

శారద కాస్సేపటివరకు ఏమీ మాట్లాడలేదు. కాస్సేపటికి "మా అన్నయ్యను గురించీ.....పది వేలుగురించీ మీకు పూర్తిగా తెలుసు. మా అన్నయ్యకు నేనూ— నాకు మా అన్నయ్యా.....మీమీద ఓ ఉన్నతమయిన భావం ఉంది, అన్నయ్యకు— మీకు కావలసిందీ ఆ పదివేలే అయితే మేము మాత్రం ఏం చెయ్యగలం?"

"ఛా! డబ్బుకోసం నిన్ను కాదంటాననుకున్నావా శారదా? పెద్దలతో దెబ్బలాడి విడిపోవడం నాకు ఇష్టంలేదు. మా నాన్న నేను మెల్లిగా చెబుతే 'వెధవాయి' నేను వేలకు వేలుపోసి నీకు చదువు చెప్పిస్తే ఇదా నువ్వు చేసే నిర్వాహకం' అని ఎగిరి పడతాడు. అందుకని ఏం చేద్దామా అని ఆలోచిస్తున్నాను. ముందర శాంతి మార్గం అనుసరిస్తాను. ఓడిపోతే అప్పుడు చూడొచ్చు. అయినా ఒకటి మట్టుకు నిజం శారదా.....నేను నిన్ను తప్పితే మరొకర్ని చేసుకోను.....మరొక్క విషయం శారదా.....నువ్వు మీ అన్నయ్యా నాతో సహకరిస్తారా.....?"

"ఇంతకాలం నాతోటీ మా అన్నయ్యతోటీ పరిచయంవున్నా ఇదన్నమాట మీకు మా గురించి తెలుసుకున్నది.? మీకోసం.....మనకోసం........ ఏ సహాయం చెయడానికైనా నేనూ, అన్నయ్యా సిద్ధమే..... ఇంతకూ మీకు మేం చెయ్యవలసిన సహాయం......?"

"ప్రస్తుతానికి ఏమీ లేదు.....కావలసినప్పుడు చెబుతాను... ."

కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడచిపోయాయి. శారద నిశ్శబ్దంగాలేచి నిల్చుంది. మూర్తి తన రూమ్‌కి దారి తీశాడు శారదను ఇంటిదాకా సాగనంపి.

* * *

రూమ్‌కి జేరేటప్పటికి రూమ్‌మేటు శాస్త్రి రూమ్‌లోనే ఉన్నాడు.....

"ఎక్కడనుంచీ.....బీచి నించేనా..... ?

"ఊఁ......" అంటూ జోడు తీసేసి కూర్చున్నాడు మూర్తి.

"శాస్త్రీ.....ఓ చిన్న సహాయం చెయ్యాలిరా..

"ఏమిటి......?"

ముందర ఈ ఉత్తరం చదువు. తర్వాత నువ్వేం చెయ్యవలసిందీ నేను చెబుతాను" అంటూ తండ్రి వ్రాసిన ఉత్తరం శాస్త్రికి ఇచ్చాడు మూర్తి.

ఉత్తరం చదివిన శాస్త్రి

"నిన్ను వెళ్ళి అమ్మాయిని చూసి అభిప్రాయం వ్రాయమని వ్రాస్తే.....నా సహాయం ఎందుకూ... నిక్షేపంలా వెళ్ళి అమ్మాయిని చూసిరా.....తర్వాత నచ్చిందనో నచ్చలేదనో వ్రాసెయ్యి......"

"అదికాదురా...నన్ను ఒక్కడివి వెళ్ళొద్దని వ్రాశారు మా నాన్నగారు.....పూర్తిగా వెళ్ళటం మానేద్దాం అంటే మా నాన్నగారు వాళ్ళకి కూడా ఉత్తరం వ్రాశారుట—నేను రేపు సాయంత్రంవచ్చి అమ్మాయిని చూస్తానని......"

"ఏడిసినట్టుంది.....నువ్వు పెళ్ళిచూపులకు వెడుతుంటే కూడా నేనెందుకూ......?

"నాకు ఒక్కడినీ వెళ్ళడానికి సిగ్గుగా వుంటుందిరా. మరో విషయం, ఏదో మా నాన్నగారు వెళ్ళి ఆ అమ్మాయిని చూసి రమ్మన్నారని వెళ్ళటంకాని.. ఆ అమ్మాయి మనకి ఎలాగా నచ్చదు....."

"ఏం! ఆ అమ్మాయిని నువ్వు ఎప్పుడైనా ఎక్కడైనా చూశావా?"

"లేదు"'

అయితే ఏమైనా జోస్యం చెప్పగలవా! ఆ అమ్మాయి బావుండదని...."

"నీకు లూనటిక్ ఎస్సైలమ్"లో డాక్టరు..... శేఖర్.....చెల్లెల్ని పరిచయం చేశాను...జ్ఞాపకం వుందా?"

"ఎవరూ? శారదకదూ?"

"ఊఁ.....ఆ అమ్మాయి—నేనూ ప్రేమించుకున్నాంరా. ఆ అమ్మాయిని తప్పితే మరొకర్ని ఎవర్నీ చేసుకోను......"

'ఎంతవాడివయ్యావురా—మాట వరసకైనా నాతో చెప్పావుకాదే' అనేశాడు శాస్త్రి.

'అయితే ఇకనేం మీ నాన్నగారితో చెప్పెయ్య... తగాదాపడవలన్నీ ఎందుకూ'అనిసలహా యిచ్చాడుశాస్త్రి.



అందమైన కామెడీ

తండ్రితో చెబితే మొదటికే మోసం వస్తుందనీ, అందుకోసం ఉపాయం ఆలోచిస్తున్నాననీ చెప్పాడు మూర్తి.

"శాస్త్రీ.....నువ్వు సహాయంచేస్తే ఏదో నీ పేరు చెప్పుకుని నేనూ—శారదా పెళ్ళి చేసుకుంటాము.

"అంతకంటేనా.....నీకే సహాయం కావాలన్నా చేస్తాను.

*　　　*　　　*

మూర్తి ఆట్టే అంత ఆట్టహాసం చెయ్యకుండా మామూలుగా బట్టలు వేసికొని శాస్త్రితో సహా ఆ అమ్మాయిని చూడటానికి బయలుదేరాడు.

అమ్మాయి తండ్రి బయటకివచ్చి వాళ్ళని లోపలకు తీసుకు వెళ్ళాడు. చాలా చక్కగా ఓ చిన్న పార్టీలా ఏర్పాటుచేసి....ఆ పార్టీలోనే పరిచయం చేశారు ఆ అమ్మాయిని మూర్తికి. ఆ అమ్మాయి కాస్సేపు కూర్చుని లోపలికి వెళ్ళి పోయింది.

మూర్తి టిఫెన్‌ప్లేట్లు ఖాళీచేసి ఓసారి అందరివైపూ తేరపారచూసి చేతిలోవున్న కాఫీగ్లాసు 'ఖంగ్' మనేలా గోడకు విసరికొట్టాడు వెంటనే ఓ వెర్రి నవ్వు నవ్వి మొహానికి చేతులు అడ్డం పెట్టేసుకున్నాడు.

అదిరిపడ్డారు ఇంట్లోవాళ్ళందరూనూ. శాస్త్రికి ఏమీ అర్థంకాక నిల్చుని మూర్తి దగ్గరకి వెళ్ళి మూర్తిని తట్టుతూ "మూర్తీ—మూర్తీ" అంటూ పలకరించాడు.

"ఏమిటండీ.....ఏమిటయ్యింది?'...కంగారుగా శాస్త్రిని ప్రశ్నించాడు, పెళ్ళికూతురి తండ్రి రమణారావుగారు.

"ఏమోనండీ....నాకూ ఏమీ అర్థం కావడం లేదు. రెండు సంవత్సరాలనుంచి నాకు రూమ్ మేట్. ఇంతవరకూ ఎప్పుడూ ఇటువంటిది జరుగలేదు" శాస్త్రి నసిగాడు.

మూర్తి అలాగే చేతులు మొహానికి అడ్డం పెట్టుకుని మాట్లాడకుండా కూర్చున్నాడు. కొంచెం సేపు కూర్చుని శాస్త్రి "వస్తామండీ" అంటూ లేచాడు. మూర్తి ఏమీ మాట్లాడకుండానే రిక్షాలో ఎక్కికూర్చున్నాడు.

శాస్త్రికి, రిక్షా బయలుదేరుతుంటే "అంతా దైవికం. ఇంతకీ అమ్మాయి అదృష్టవంతురాలు..." అన్న రమణారావుగారి మాటలు స్పష్టంగా విన్పించాయి.

ఆరోజు ఆదివారం. మూర్తి లోపల రూమ్‌లో నిద్ర పోతున్నాడు. శాస్త్రి ముందరరూమ్‌లో కూర్చుని ఏదో చదువుకుంటున్నాడు...

ఇంతలో తలుపు తెరుచుకొని మూర్తి తండ్రి కృష్ణారావుగారు లోపలికి వచ్చారు.

"మీరా...ఉత్తరమైనా వ్రాయకుండా వచ్చారే—ఉత్తరం వ్రాస్తే స్టేషన్‌కి వచ్చేవాణ్ణి కదండీ..."

"పరవాలేదోయ్. నీ ఉత్తరం...రమణారావుగారి ఉత్తరం అందిన తర్వాత నా మనస్సు మనస్సులో లేదనుకో. నువ్వేమో మూర్తికి కొంచెం వంట్లో బాగుండలేదని వ్రాస్తావు.....రమణారావుగారు మీ అబ్బాయికి మతి చలించిందని వ్రాస్తాడు. ఇంతకీ మూర్తి ఏడి?"

మూర్తి లోపల గదిలో నిద్రపోతున్నాడనీ, అతనికి నిద్ర విశ్రాంతి చాలా అవసరం అని డాక్టరుగారు చెప్పారనీ చెప్పాడు శాస్త్రి.

"అదేమిటోయ్. నిక్షేపంలాంటి మూర్తికి పిచ్చి అంటాడేమిటి రమణారావుగారు?.....అహా! నువ్వే చెప్పు రెండు సంవత్సరాలనుంచీ నువ్వూ మావాడు ఒకటే ఇంట్లో వుంటున్నారుకదా....?"

"అబ్బే అది పిచ్చికాదనుకోండి. ఓవారం రోజుల నుంచీ మూర్తి అదోవిధంగా వుంటున్నాడు. సరిగా మాట్లాడడు...ఇప్పుడు కొంచెం నయమేననుకోండి. డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళి చూపించాను. ఏదో మందిచ్చి మళ్ళీ ఓవారం రోజుల తర్వాత తీసుకు రమ్మన్నాడు. ఏమీ కంగారు పడక్కర్లేదన్నాడు. అయినా ఎందుకైనా మంచిదని మీకు వ్రాసాను...

ఇంతలో మూర్తి లేచి బయట గదిలోకి వచ్చాడు తండ్రివైపు ఓ వెర్రిచూపు చూశాడు.

"ఏరా నాయనా.....ఏమిటి అలా చూస్తావ్?

'ఉం!' అనేసి లోపలికి వెళ్ళిపోయాడు మూర్తి.

"ఇప్పుడు ఆట్టే మాట్లాడించకండి. సాయంత్రం డాక్టరు దగ్గరకు వెడదాం" అన్నాడు శాస్త్రి.

*　　　*　　　*

"ఈయన మూర్తి తండ్రిగారు కృష్ణారావుగారు ....ఈయన డాక్టర్ శేఖర్. 'లూనటిక్ ఎస్సైలమ్'లో పని చేస్తున్నారు" ఒకరిని ఒకరికి పరిచయం చేశాడు శాస్త్రి. మూర్తి ఏమీ మాట్లాడకుండా కుర్చీలో కూర్చున్నాడు. "కూర్చోండి" అనేసి డాక్టర్ శేఖర్‌కూడా ఓ కుర్చీలో కూర్చున్నాడు.

"డాక్టరుగారూ. .మావాడి విషయం "

"మీరు నాతో ఓసారి పక్క గదిలోకి రండని కృష్ణారావుగారిని తీసుకు వెళ్ళిపోయాడు డాక్టర్ శేఖర్

"ఇప్పుడు చెప్పండి మీరు చెప్పదలచుకున్నది..."

"మావాడి విషయం ఏమిటండీ డాక్టరుగారూ? పెద్ద పిచ్చి కళలు కూడా కన్పించవు. ఏమి మాటాడినా విన్పించనట్టుగా వుంటాడు. ఎప్పుడైనా మాట్లాడుతాడుట. మాట్లాడినప్పుడు సరిగానే మాట్లాడుతాడట......"

"మీరు మరేం బెంగపెట్టుకోవలసిన అవసరం లేదండి.......ఓవారం రోజులపాటు మందులూ, ఇంజెక్షన్లూ ఇవ్వాలి. రెండు మూడు రోజులలోనే మార్పు కనిపిస్తుందిలెండి. ఈవారం రోజులపాటు అతనికి పూర్తిగా విశ్రాంతి కావాలి. తెలిసిన వాళ్ళెవ్వరూ ఎక్కువగా కలవడం మంచిదికాదు.....అతనిని ఆస్పత్రిలో జేర్పించడం అనవసరం. ఆస్పత్రి వాతావరణం అతనికి అసలు మంచిదికాదు....ఈవారం రోజులపాటు నేను అతని ప్రతి కదలికా కూడా పరీక్షించాలి. అందుకని వీలయినంత దగ్గరలో వుంటే మంచిది.....మీకు అభ్యంతరం లేకపోతే మా యింట్లో ఓ గదిలో వుంచండి. మీరు మాత్రం అతనిని మళ్ళీ నేను చెప్పేవరకు కలుసుకోవద్దు.

(38-వ పేజీ చూడండి)

చెప్పటం ప్రైవేటుచెప్పుతున్నట్లుగా భావించలేక పోతున్నారుగాని, బ్రహ్మానందంగారి పిల్లలకు మాత్రం ప్రైవేటుమాష్టరు అవసరంలేకుండా పోయింది.

బ్రహ్మానందంగారు గుంటూరు వచ్చిన కొద్ది రోజులలోనే శనివారంనాటి రాత్రులందు పది గంటలవరకు ఆంజనేయస్వామి భజనలు తన యింటి వద్దనే ప్రారంభించారు. ఆనాడు తన ఖర్చుమీదనే వడపప్పు పానకం చేయించి దేవునికి నైవేద్యము పెట్టేవాడు. వచ్చినవారు అచ్చట స్తంభమునకు కట్టిన "ఉండీ"లో తలకొక కానీయో, అర్థ ణాయో వేసేవారు. ఎంత తక్కువ వచ్చినా కనీసము అయిదారు రూపాయలు అయినా ప్రోగయ్యేవి.

ఆయన దైవభక్తి, మంచితనము ఆఫీసులోనే గాక, తనుంటున్న వీధిలోనూ, క్రమేణ ఆ పేట అంతా ప్రాకింది. ఎవరిని అడిగినా బ్రహ్మానందం గారుగానీ, పార్వతమ్మగారుగానీ ఎంత మంచివారమ్మా అంటూ కనీసం అయిదు నిముషాలన్నా పొగిడేవారు.

ఇంతలో శ్రీరామనవమిరోజు దగ్గరకు వస్తున్నది. ఇంకా పదిహేను రోజులుండగానే తన యింటిముందు పెద్ద పందిరివేసి శ్రీరామనవమి ఆర్భాటంగా చేయాలని నిశ్చయించుకొన్నానని ఒకరోజురాత్రి భోజనాలవద్ద గోపాలరావుతో చెప్పారు బ్రహ్మానందంగారు. గోపాలరావు ఈవిషయం మరునాడు మిగతా గుమాస్తాలతో చెప్పాడు. వారంతా బ్రహ్మానందంగారు పూనుకొనినపని జయప్రదంగా చేయుటంకొరకు, బ్రహ్మానందం గారుంటున్న పేటలో చందాలు వసూలుచేసి ఆ రోజున బీదలకు అన్నదానంగూడా చేయ లనుకొన్నారు. ఈ విషయం బ్రహ్మానందంగారితో ముందుగానే చెప్తే వద్దంటారేమోనని వారికి తెలియనీయకుండగనే ఒక ఆదివారంనాడు యిద్దరిద్దరు చొప్పున పేటలోవున్న వీధులన్నీ తిరిగి వచ్చారు. సాయంకాలమయ్యేసరికి అందరూ తెచ్చినవి ప్రోగు జేయగా పాతిక బస్తాల బియ్యమూ, నాలుగు వందల రూపాయల రొఖ్ఖమూ తేలింది.

బ్రహ్మానందశర్మ

వీటన్నింటిని తీసికొచ్చి బ్రహ్మానందంగారికి యివ్వబోగా వారికి కోపమువచ్చి.

"గోపాలరావు! యిదంతా నీ ప్రోద్బలమనుకొంటాను. ఇవన్నీ లేకపోతే మనం శ్రీరామనవమి చేసికోలేమా! లేకపోతే దేవుడు ఊరుకోడా!" అన్నాడు. గోపాలరావు చిన్నబుచ్చుకొన్న ముఖంచూసి "నేనంటున్నానని బాధపడకు. నీవు యింకా కుర్రవాడివి! లోకంసంగతి నీకు తెలియదు. ఒక్క విషయం మాత్రం జ్ఞాపకముంచుకో. పదిమంది సొమ్ము కలిపివాడేటప్పుడు మనం ఎంత సదుద్దేశ్యంతో మంచిగా, న్యాయంగా, ఖర్చుపెట్టినా ఎవరో ఒకరు తప్పుమాట అంటారు. అది లోకసహజం. కాబట్టి మనం మనకు వీలైన దానితోనే చేయాలిగాని యితరులవద్దనుండి ఆశించగూడదు. తీసికోరాదు" అని గ్రుక్క త్రిప్పకుండ చెప్పారు. గోపాలరావు ఏమీ మాట్లాడలేకపోయినాడు. ఇది గమనించి ముకుందరావు కలుగజేసికొని "యిందులో గోపాలరావు తప్పేమీలేదండి. మేమందరం కలసి మాట్లాడుకునే ఈ పని చేశాం. అయినా మీలో ఎవరు తప్పులు పడ్తారండి" అన్నాడు.

"అలా అనకు ముకుందరావు. నాకు మంచిది, అవసరం అని తోచింది నేను చేశాననుకో. అది నీకు అనవసరం అని తోస్తే నేను ప్రజలసొమ్ము పాడు చేస్తున్నానని అనుకోవచ్చుగా నువ్వు. అందుకనే ఈ గొడవలన్నీ పెట్టుకోగూడదంటాను."

"మీరు చెప్పినమాట నిజమేననుకోండి. అయినా ఈ దేవునికార్యంలో మీయందు ఎవ్వరూ తప్పు పట్టించుకోరు" అని హామీ యిచ్చాడు ముకుందరావు. మిగిలినవారుగూడా ముకుందం చెప్పినదానిని సమర్థిస్తూ ఎలాగైతేనేం బ్రహ్మానందంగారిచేత ఆ బియ్యము, పైకము తీసికునేందుకు ఒప్పించారు.

శ్రీరామనవమిరోజు వచ్చింది. భగవంతుని పెళ్ళికి అందరూ పెద్దలే. గుమాస్తాలందరూ మనిషికొకపని చక్కపెడ్తున్నారు. పార్వతమ్మ విషయం చెప్పనే అక్కరలేదు. ఒక్క నిముషంపాటుగూడా ఆమె నోరుగాని, కాళ్ళుగాని ఊరికెనే ఉండడంలేదు. తన యింట్లో పెళ్ళికంటె ఎక్కువ జాగ్రత్తతో పనులన్నీ చూసుకొంటోంది. ఆరోజు పెళ్ళిపీటల మీద బ్రహ్మానందంగారు, పార్వతమ్మగారు కూర్చున్నారు. ఆ పేటలోనివారంతా బ్రహ్మానందంగారింట్లో పెళ్ళిలాగునే అందరు చదివింపులప్పుడు తలా ఒక రూపాయి, రెండు రూపాయలు చదివించటం మొదలుపెట్టారు. అందులో కొంతమంది ఒక చీరె, రవికగుడ్డగానీ, లేకపోతే బ్రహ్మానందం గారికి ధోవతులుగాని తీసుకుని వచ్చారు. పెళ్ళి పీటలమీదనుంచి లేచి కొంచెం విశ్రాంతిగా వున్నప్పుడు వచ్చినవారిలో ముఖ్యులనుకొన్నవారందరికీ నాలుగురోజుల క్రితం వచ్చిన మద్రాసులో ఆడిటర్గా వుంటున్న, తన బావమరది మోహనరావును అందరికీ పరిచయంచేస్తూ, యింక మీదట మోహనరావు గుంటూరులోనే ఆడిటర్గా ప్రాక్టీస్ చేయబోతున్నాడని పరిచయంచేశాడు.

ఆరోజు శ్రీరామనవమి కార్యక్రమమంతా ముగిసేసరికి రాత్రి రెండుగంటలు దాటింది. వచ్చిన వాళ్ళందరూ వెళ్ళిపోయినారు. పార్వతమ్మగారు చదివింపులసమయంలో వచ్చిన గుడ్డలు పెట్టెలో జాగ్రత్తపరుస్తూ, ఎన్ని వచ్చినవో లెఖ్ఖపెట్టింది. మొత్తముమీద 16 చీరెలు, 22 రవికగుడ్డలు, 14 ధోవతులు, 7 ఉత్తరీయములు, 394 రూపాయల రొఖ్ఖం వచ్చింది. ఈ ఏడాదికి తనకుగాని, తన భర్తకుగాని గుడ్డలు కొనవలసిన అవసరం లేదుగదా అని సంతోషపడినది.

బ్రహ్మానందంగారు గుంటూరు వచ్చిన రెండు మూడు నెలలలోనే పరిచయస్తులందరికీ నిజంగా ఏ ఆస్తిపాస్తులు లేకపోయినా, కాస్తో కూస్తో ఆస్తిపరుడుగా కన్పించాడు. లేకపోతే వచ్చే నూటడెబ్భై రూపాయల జీతంలో ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా నిత్యకళ్యాణం పచ్చతోరణంగా సంసారం నడుపగలుగుతాడు? ★

అందమైన కావేండి

(18-వ పేజీ తరువాయి)

"ఏమోనండి. అంతా అగమ్యగోచరంగావుంది. పోనీ ఏ మద్రాసో తీసుకువెళ్ళమంటారా ?" చాలా అమాయకంగానూ, ఆదుర్దాతోనూ ప్రశ్నించాడు కృష్ణారావుగారు.

"మీకు ముందరే చెప్పాను కదండి. మీరేమీ కంగారు పడనక్కర్లేదు. అంతాసరిగానే అవుతుంది లెండి......"

"అయితే మూర్తిని ఇక్కడే వదిలెయ్యమంటారా?

మీకు అనవసరమయిన శ్రమ అవుతుందేమో? పోనీ వాళ్ళ అమ్మను ఈ ఊరు రప్పించమంటారా?

"మరేం పరవాలేదులెండి—అనవసరంగా ఆవిడని కంగారు పెట్టకండి. నౌకర్లు వాళ్ళు వుండనే వున్నారు.....భోజనం వాట్లనిగురించి కూడా మీరొట్టే బాధ పడకండి....అన్నీ నేను ఏర్పాటు చేయిస్తాను అతని బట్టలూ ఇంకేమైనా కావలసినవి వుంటే పంపించండి......"

మూర్తిని అక్కడే వదిలేసి శాస్త్రి—కృష్ణారావుగారు తిరిగి ఇంటికి వచ్చేస్తున్నారు.

"మీరు రోజూ ఓసారివచ్చి నన్ను కలసుకోండి.. రెండు మూడు రోజులవరకూ అతనిని మాత్రం అసలు కలసుకోవద్దు" అని హెచ్చరించాడు డాక్టరు.

ఇంటికి వచ్చేస్తుంటే మూర్తి అలా అవుతాడని కలలో కూడా అనుకోలేదని ఎంతో బాధ వెలిబుచ్చారు.

రోజూ కృష్ణారావుగారూ, శాస్త్రీ వెళ్ళి డాక్టరు గారిని కలుసుకుని మూర్తి యోగక్షేమాలు తెలుసుకుంటూ వుండేవారు. మూడు, నాగులు రోజులు గడచిపోయాయి.

ఆరోజు డాక్టర్ శేఖర్ "మీరు మూర్తిని ఇవేళ కలుసుకోవచ్చులెండి అయితే అతన్ని అట్టే మాట్లాడించకండి"

శాస్త్రి, కృష్ణారావుగారూ మూర్తి గదిలోకి వెళ్ళారు.

మూర్తి వాళ్ళని చూడగానే లేచి కూర్చోబోయాడు. "పడుకోరా మూర్తి—అనవసరంగా లేవకు" వారించారు శాస్త్రి ఆయనా కూడాను.

మూర్తి మళ్ళీ పక్కమీద పడుకున్నాడు.

"ఎలావుందిరామూర్తీ ?"

"బాగానేవుంది నాన్నా. ఇక మన రూమ్కి వెళ్ళిపోదామా?"

"లేదు ఇంకొక్కవారం రోజులు ఇక్కడేవుంటే మంచిది, మీ ఆఫీసుకి కావాలంటే మెడికల్ సర్టిఫికేట్ పంపుదాం" అన్నాడు డాక్టర్ శేఖర్.

మూర్తిని విశ్రాంతి తీసుకోమని వాళ్ళు ఆ గదిలోనుంచి బయటకు వచ్చేశారు.

"మీ వాడికి జబ్బేమీ లేదండీ. తాత్కాలికంగా కొంచెం మతి చలించింది. ఇప్పుడు మళ్ళీ మామూలుగానే వున్నాడు.....మరో విషయం అతనికి ఇష్టం

లేని పని ఏమీ చెయ్యకండి ముఖ్యంగా వివాహ విషయంలో.....

వివాహం విషయంలో అతనికి అసలు ఎదురు చెప్పకండి. అతనికి నచ్చిన అమ్మాయినే చెయ్యండి.. వంటరివాడుగా మాత్రం ఆట్టేకాలం వుండనీయకండి....మీరు మళ్ళీ ఓ రెండు రోజులవరకు మూర్తిని కలుసుకోవద్దు......"

"అదేమిటండీ డాక్టరుగారూ—ఒక్కగా నొక్క కొడుకు. వాడి ఇష్టానికి అడ్డు పెడతామా...." కృష్ణారావు కొడుకుమీద తనకివున్న వాత్సల్యం అంతా మాటల్లో తెలిసేలా అన్నారు డాక్టర్ శేఖర్‌తోటి. ఇంటికి వచ్చేస్తుంటే "కుర్రాడయినా చాలా తెలివైనవాడిలా ఉన్నాడోయ్ డాక్టరు శేఖర్" అన్నాడు శాస్త్రితో.

* * *

మరో రెండు మూడు రోజులు గడచిపోయాయి.

"కూర్చో శారదా....."

"ముందర కాఫీ తీసుకోండి"

"ఎవరీ శారద' అనుకుంటూ మూర్తి గదిలోకి అడుగుపెట్టారు శాస్త్రితోసహా కృష్ణారావుగారు.

తండ్రిని చూడగానే లేచి కూర్చున్నాడు మూర్తి వెంటనే "శారదా ఆయన మా నాన్నగారు..... వాకు మారూమ్‌మేట్ శాస్త్రి, అని శారదకి తండ్రినీ, శాస్త్రినీ పరిచయంచేసి శారద—డాక్టర్ శేఖర్‌గారి చెల్లెలు—బియ్యే పాసయ్యింది అని వాళ్ళకి శారదని పరిచయం చేశాడు.....

'అప్పుడే ఎంత మార్పు వచ్చింది' మూర్తిలో అనుకున్నాడు కృష్ణారావుగారు వెంటనే శారద వాళ్ళిద్దరికీ నమస్కారంపెట్టి లోపలికివెళ్ళి మరో రెండు కప్పుల కాఫీతో ప్రత్యక్షమయింది.

"మీరు కూడా కూర్చోండి శారదా....ఎంతసేపు నిల్చుంటారు....." అన్నాడు మూర్తి.

శారద కూడా కూర్చుంది.

"నాన్నా నిజంగా డాక్టర్ శేఖర్‌గారితోపాటు, సమానంగా చూసింది ఈవిడ.....పాపం ఎంత శ్రమపడిందో!"

శారదవైపు కృతజ్ఞతా పూర్వకంగా చూశాడు కృష్ణారావుగారు.

ఆ చూపులోనే కృష్ణారావుగారికి శారదలో ఏదో విశిష్టత కనిపించింది......ఎందుకో ఆమె తన కోడలైతే ఎంత బావుంటుంది అనిపించింది! అయితే పిచ్చివచ్చి కుదిరిన మూర్తిని ఆమె చేసుకుంటుందా అన్న అనుమానం వచ్చింది.

"శారదా.....' లోపల్నించి పిలుపు వినిపించింది.

"వస్తానండీ—మా వదిన పిలుస్తోంది" అంటూ లోపలికి వెళ్ళిపోయింది శారద

"నాన్నా......"

"ఊం......ఏం కావాలి నాయనా......"

"శారదని గురించి మీ అభిప్రాయం ఏమిటి..."

"బాగానే వుంటుంది. చదువుకున్నా వినయ విధేయతలు ఉన్నాయి....."

"ఆ అమ్మాయిని అయితే చేసుకుంటాను' అన్నట్టుగా చూచాయగా చెప్పాడు మూర్తి మాటల సందర్భంలో.

మరొక్కప్పుడైతే "ఏడవలేకపోయావ్" అని వుండేవాడే. కాని డాక్టరుగారు చెప్పిన మాటలు జ్ఞాపకానికివచ్చాయి కృష్ణారావుగారికి.

"అలాగే.....ఆ విషయం డాక్టరుగారితోనే మాట్లాడుతా!" అనేశాడు ఆయన కొడుక్కి ఎదురు చెప్పలేక

అంతలో డాక్టర్ శేఖర్ తిరిగి వచ్చాడు. కాస్సేపు మూర్తి గదిలో కూర్చుని బయటకు వచ్చేసారు ఆ ముగ్గురూనూ.

"డాక్టరుగారూ.....మావాడు ఓ అమ్మాయి పేరుచెప్పి ఆ అమ్మాయినయితే చేసుకుంటానంటున్నాడు.. ..ఆ అమ్మాయిని ఇచ్చి చెయ్యవలసిందేనా."

"మీకు ముందరే చెప్పాను. అతని ఇష్టప్రకారం జరగడమే చాలా మంచిది. లేకపోతే మళ్ళీ ఏమైనా జరుగవచ్చు. ఒకవేళ పిచ్చివచ్చి కుదిరిన వాడికి మేం పిల్లని ఇవ్వమని వాళ్ళంటే . .కట్నాలూ కానుకలు అడగడం మానెయ్యండి. అప్పుడు ఒప్పుకుంటారేమో ?"

మొగుడు మీద అలిగి భార్య పుట్టింటికి వచ్చేసింది. విచారంగా అరుగు మీద కూర్చుని వున్న తండ్రి, కూతురు రాకకు విస్తుపోయి "ఏమిటమ్మా ఉత్తరం అయినా రాయకుండా ఇలా వచ్చేసేవు" అన్నాడు.

కూతురు:- "మా ఆయన నన్ను తిట్టినందుకు కోపమొచ్చి, ఇక్కడ కొన్నాళ్ళుంటే ఆయనకు బుద్ధొస్తుందని వచ్చాను. అది సరేగాని అమ్మేది నాన్నా."

తండ్రి:- నిన్న నేనేదో చిన్నిమాట అన్నానని అలిగి పుట్టింటికి వెళ్ళిపోయింది.

పిరదౌసి (భీమవరం)

"కట్నాలూ కానుకలు ఎవరికి కావాలండీ?.... డాక్టరుగారూ.... ఇది కూడ మీమీదే ఆధారపడి వుంటుంది......మీచెల్లెలు శారదని చేసుకుంటానంటున్నాడు...." మీరు ఒప్పుకోకపోతే మావాడి గతి ఏమిటి అన్నట్టు మొహంపెట్టి.

ఏమిటి! మీ పిచ్చి కొడుక్కి నా చెల్లెల్ని ఇస్తానా?" అన్నట్టుగా చూశాడు డాక్టర్ శేఖర్.

"డాక్టరుగారూ...మీరే చెప్పారుకదూ మూర్తికి పెద్ద జబ్బేమీ లేదని......నాకు ఏదో కాస్తో కూస్తో ఆస్తివుంది. మూర్తి చదువుకున్నాడు—ఉద్యోగం చేస్తున్నాడు....."

డాక్టర్ శేఖర్ ఇంకా అలాగే చూస్తున్నాడు.

"డాక్టరుగారూ—మీ మాటమీద మీకే నమ్మకంలేదా? మూర్తికి పిచ్చికాదు కదూ...." గుడ్ల నిండా నీళ్ళు నింపుకున్నాడు కృష్ణారావుగారు.

"నా మాటమీద నాకు పూర్తిగా నమ్మకం వుంది .. .శారదకి ఇష్టమైతే నాకు అభ్యంతరం ఏమీలేదు... శారదని మీరే అడిగి చూడండి" అంటూ శారదని—పిలిచాడు శేఖర్

"వస్తున్నా—అన్నాయ్" అంటూ బయటకి వచ్చింది శారద.

"చూడు చెల్లాయ్. మూర్తి నీకు గత ఏడు ఎనిమిది రోజులుగా తెలుసు. అతనిది పిచ్చికాదనీ, కేవలం తాత్కాలికమైన మతి చలనం అని కూడా నీకు తెలుసు..... ఆ విషయం మళ్ళీ నేను హామీ ఇస్తాను .... వాళ్ళ నాన్నగారికి నిన్ను మూర్తికి చేసుకుందామని వుందిట ...దీంట్లో బలవంతం ఏమీ లేదు. నీకు ఇష్టమేనా?"

"నా శ్రేయస్సు కోరేవాడివి.... నీకు ఇష్టమైతే నాకూ ఇష్టమే" అంటూ లోపలికి వెళ్ళిపోయింది శారద.

'నిజంగా మమ్మల్ని కాపాడావమ్మా' అనుకున్నాడు కృష్ణారావుగారు.

* * *

మూర్తి శారద వివాహం జరిగిపోయింది. కోడలిని చూసి మూర్తి తల్లి తండ్రి మురిసిపోయారు. వివాహం అనంతరం ఓ నెల్లాళ్ళు సెలవుపెట్టి తల్లి దండ్రుల దగ్గరవుండి విశాఖపట్నం తిరిగి వెళ్ళిపోయాడు శారదతో సహా మూర్తి.

ఆరోజు మూర్తి గది సర్దిస్తున్నారు కృష్ణారావుగారు దగ్గరుండి. డ్రాయర్లో శాస్త్రి చిరునామాతో ఓ కవరు కనిపించింది ఆయనికి.

'హుఁ' వీడికి అసలు డబ్బు విలువ తెలియకుండా పోయింది' అనుకుంటూ ఆ కవరుపైకి తీశారు

ఆ కవరు అతికించడం కూడా మర్చిపోయాడు మూర్తి—దాంతో లోపల ఉత్తరం తీశాడు కృష్ణారావుగారు. అవసరం లేనిది అయితే చింపెయ్యొచ్చు నని

ఉత్తరం చదవడం మొదలుపెట్టారు.

ప్రియమైన మిత్రుడు శాస్త్రికి,

నిజంగా నీలాటి మిత్రులు వేలల్లో ఒక్కడైనా వుండటం కష్టం. నేను శారదను వివాహం చేసుకోవడంకోసం ఆడిన నాటకంలో నువ్వు, డాక్టరు శేఖర్ మీ మీ పాత్రలని బ్రహ్మాండంగా పోషించారు. మా నాన్నగారు మన నాటకానికి అడ్డు ఎక్కడా తగల్లేదు.

నిజంగా నువ్వు చేసిన సహాయానికి నీకు ఎంతో ఋణపడివున్నాను....నీలాటి మిత్రుడికి బదిలీ అయిపోయిందంటే ఎంతో విచారంగా వుంది....

నేనూ—శారదా రేపు విశాఖపట్నం వెడుతున్నాం. నువ్వు మా యింటికి మొదటి అతిథిగా రావాలని కోరుతున్నాం మేం ఇద్దరం.. ..ఉత్తరాలు వ్రాస్తూ వుండు.

నీ ప్రియమిత్రుడు
మూర్తి.....

ఈ ఉత్తరం చదివిన కృష్ణారావుగారికి కథ అంతా అర్థమయ్యింది.

'మంచి నాటకం ఆడేరు కుర్రకారు' అనిపించిందేకాని మూర్తిమీద కోపం రాలేదు ఆయనకి. ఆ ఉత్తరం చివర "మిమ్మల్ని అందర్నీ అభినందించవలసిందే" అని ఒక్క వాక్యం వ్రాసి సంతకం చేసి—ఆ ఉత్తరం స్వహస్తాలతో పోస్టు చేశారు—కృష్ణారావుగారు. ★